మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం



మల్కాజిగిరిలో రాజశేఖర్‌రెడ్డి ప్రచారం



కాలనీ వాసులతో..





ఈస్ట్ ఆనంద్‌బాగ్ ప్రచారంలో పాల్గొన్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ మురుగేష్

మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి



అల్వాల్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు అవ్వడం ఖాయమని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన సమావేశంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణకు భవిష్యత్

మల్కాజిగిరి: బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో జరిగిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల సీమాంధ్ర పాలకుల పాలనలో తెలంగాణ దగాకు గురవడమే తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. కేసీఆర్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర రూపురేఖలు మారిపోయాయన్నారు. నిరంతర విద్యుత్, నీళ్లు, నిధులు, సంక్షేమ పథకాలతో దేశంలోనే అగ్రగామిగా నిలిచేలా చేశారన్నారు. మరోమారు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం వల్ల ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రచారంలో మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సతీష్, గణేష్, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో..

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేష్ ప్రచారం నిర్వహించారు. నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే పడవలాంటిదని, అటువంటి దాంతో ప్రజలు ప్రయాణం చేయరన్నారు. అన్ని వర్గాలకు చేయూత అందిస్తూ.. రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మరోమారు గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలు కూడా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కేబుల్ రమేష్, సుబ్బలక్ష్మి, నవీన్ యాదవ్ తదితరులు ఉన్నారు.





మల్కాజిగిరిలో సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

తెలంగాణ జిమ్ అసోసియేషన్ సమస్యలను పరిష్కరిస్తా: మంత్రి కేటీఆర్



ఉప్పల్: తెలంగాణలో ఫిట్‌నెస్ పరిశ్రమ, జిమ్ ఓనర్స్ సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హామీ ఇచ్చినట్లు తెలంగాణ జిమ్ ఓనర్స్ అసోసియేషన్ తెలిపింది. ఈ మేరకు సోమవారం తెలంగాణ జిమ్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జయసింహ, ప్రధాన కార్యదర్శి పవన్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్‌ను కలిసి సమస్యలను వినతి పత్రం ద్వారా తెలిపారు. ఆరోగ్య తెలంగాణ కావాలంటే అన్ని వయస్సుల వారికి ఫిట్‌నెస్‌పై అవగాహన అవసరమని వినతి పత్రంలో పేర్కొన్నారు. చాలా వరకు ఫిట్‌నెస్‌పై అవగాహన రావడం లేదని, అందుకు ప్రభుత్వం తరఫున అవగాహన, ప్రచారం చేసే అవకాశాలను కల్పించాలని కోరారు. ఫిట్‌నెస్ పరిశ్రమలను ఆదుకోవాలని మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

మల్లారెడ్డిని ఇంటికి పంపడం ఖాయం



కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

మేడిపల్లి: పీర్జాదిగూడలోని పలు కాలనీల్లో సోమవారం ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ నేతలు కరపత్రాలను పంచుతూ ప్రచారం చేశారు. పీర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. పీర్జాదిగూడలో కాంగ్రెస్‌వైపు ప్రజలు చూస్తున్నారని అన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూస్తుంటే మల్లారెడ్డిని ఇంటికి పంపడం ఖాయం అని పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ లక్షకు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. బీఆర్‌ఎస్‌తో విసుగు చెందిన ప్రజలు, ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని చూస్తున్నారని అన్నారు.

ఉప్పల్ పీఎస్ వద్ద కాంగ్రెస్ నేతల ఆందోళన

ఉప్పల్: ఉప్పల్ సీఐ శ్రవణ్‌కుమార్ పండగ పూట అర్ధరాత్రి స్థానికంగా ఉండే యువకుడిని చితక బాదడాన్ని నిరసిస్తూ ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అర్ధరాత్రి ఉప్పల్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. బాధితులు తెలిపిన వివరాలు.. ఉప్పల్ దేవేందర్‌నగర్ ప్రాంతానికి చెందిన షేక్ అలీం రెండుసార్లు కాలనీ అధ్యక్షుడిగా పనిచేశాడు. కాంగ్రెస్‌లో ఉన్నందుకు కొన్నాళ్లుగా ఇతర పార్టీల వారు అనేక ఇబ్బందులు పెడుతున్నారని అలీం ఆరోపించాడు. ఈ క్రమంలో ఆదివారం అర్ధరాత్రి ఉప్పల్ సీఐ శ్రవణ్‌కుమార్ ఎస్‌ఐతో కలిసి ఇంట్లోకి వచ్చి భూతులు తిట్టాడని, ఎందుకు తిడుతున్నావని ప్రశ్నిస్తే ఫోన్ లాక్కొని చితకబాదాడని ఆరోపించారు. ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డితో పాటు వందలాది మంది కార్యకర్తలు ఉప్పల్ స్టేషన్‌కు చేరుకొని బాధితుడికి న్యాయం చేయాలని, సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఐపై రాష్ట్ర ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రకటించారు.

సీఐ శ్రవణ్ కుమార్ వివరణ

అలీంతో తనకు ఎలాంటి విభేదాలు లేవని, ఆయన్ను కొట్టాల్సిన అవసరం లేదన్నాడు. దేవేందర్ నగర్ కాలనీలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మద్యం సేవించి వచ్చి అతనే హంగామా సృష్టించాడన్నారు.

మల్కాజిగిరిలో 8 మంది నామినేషన్ల తిరస్కరణ

మల్కాజిగిరి: మల్కాజిగిరి అసెంబ్లీ స్థానానికి నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఎనిమిది మంది నామినేషన్లను తిరస్కరించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు, బీజేపీ అభ్యర్థి రాంచందర్ రావులతో పాటు 38 మంది నామినేషన్లను ఆమోదించగా, భారతీయ జనతా పార్టీ పేరుతో దాఖలు చేసిన మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, ప్రసన్నకుమారి, రామిశెట్టి రామక్రిష్ణ, దండుగుల వెంకటేష్, ఆల్ ఇండియా మహిళా ఎంపవర్‌మెంట్ పార్టీకి చెందిన శ్రవణ్‌కుమార్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్‌కు చెందిన గోగిరెడ్డి అంజనీదేవి, స్వతంత్ర అభ్యర్థి మహ్మద్ సలీమ్, రవిచంద్ర నామినేషన్లను తిరస్కరించారు.

ఆర్థిక సాయం

గౌతంనగర్: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ వై.కే.రాకేష్ కుటుంబానికి గౌతంనగర్ డివిజన్ హనుమాన్‌పేట్‌కు చెందిన ది సిటిజన్ బ్యాంక్ కో–ఆపరేటివ్ సొసైటీ మేనేజర్ ఎస్.ఎమ్ ఫీరాన్ సోమవారం రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఏవీ.స్వామి, రాజేశ్వర్‌రావు, సిబ్బంది అనిల్, ప్రియాంక, దినేష్, హర్ష తదితరులు ఉన్నారు.

ఉప్పల్‌లో మూడు నామినేషన్ల తిరస్కరణ

ఉప్పల్: నియోజవర్గంలో 37 మంది అభ్యర్థులు 64 నామినేషన్లు వేశారు. అందులో చాలా వరకు స్వతంత్ర అభ్యర్థులు ఉండగా మరి కొందరు రిజిస్టర్డ్ పార్టీలు, నేషనల్, స్థానిక పార్టీల అభ్యర్థులున్నారు. 37 మంది అభ్యర్థుల్లో ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురైనట్లు సోమవారం ఎన్నికల అధికారులు ప్రకటించారు. జైమహాభారత్ పార్టీ అభ్యర్థి అంప్రయాని దీప్తి, అనిల్తామాజా, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ కె.సురేష్, తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ అభ్యర్థి ఎం.మల్లేషం నామినేషన్లను తిరస్కరించారు.

మార్పు కోసం బీజేపీని గెలిపించండి

అల్వాల్: రానున్న ఎన్నికల్లో మల్కాజిగిరిలో మార్పు కోసం భారతీయ జనతాపార్టీ గెలుపునకు అందరూ కృషి చేయాలని మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఎన్.రాంచందర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన ఎన్నిక ప్రచారం నిర్వహించారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన వక్ఫ్ బోర్డు జేఏసీ ప్రతినిధులు

బోడుప్పల్: బోడుప్పల్ వక్ఫ్ బోర్డు జేఏసీ ప్రతినిధులు సోమవారం మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డిని కలిసి తమ సమస్యపై వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం లేని సమస్యను సృష్టించి తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బోడుప్పల్‌లోనే వక్ఫ్ బోర్డు సమస్యకు పరిష్కారం చూపుతామని ఆయన హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. అనంతరం బోడుప్పల్‌లో వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు సమస్యను పరిష్కరించడంలో మంత్రి చామకూర మల్లారెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. బీఆర్‌ఎస్ బూటకపు మాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని అన్నారు. రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో బోడుప్పల్ కాంగ్రెస్ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, జేఏసీ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



నాచారం కాంక్రీట్ ఓపాజోలో మాట్లాడుతున్న రాగిడి లక్ష్మారెడ్డి



బీఎల్‌ఆర్‌కు మద్దతు ప్రకటిస్తున్న వీఎన్‌రెడ్డినగర్ కాలనీ ప్రతినిధులు

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



బీఎల్‌ఆర్‌కు మద్దతు తెలుపుతున్న నాగార్జుననగర్ కాలనీవాసులు

ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తనదైన శైలిలో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఆయా కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశమై వారి అవసరాలు, సమస్యలను తెలుసుకుంటున్నారు. సమస్యల పరిష్కారానికి హామీలు ఇస్తూ వారి మద్దతు కూడగట్టుకుంటూ ముందుకు సాగుతున్నారు. చర్లపల్లి డివిజన్, వీఎన్‌రెడ్డినగర్ కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు బీఎల్‌ఆర్‌కు వారి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, వాసుదేవరెడ్డి, హన్మంత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, సూర్యభగవాన్, రాంచందర్, వెంకటరావు, రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కనకరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కమ్మ సంఘం ప్రతినిధుల మద్దతు

మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన కమ్మ సంఘం ప్రతినిధులు బీఆర్‌ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీఎల్‌ఆర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కమ్మ కులస్తుల సంక్షేమానికి తోడ్పాటు అందించినట్లు తెలిపారు. కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మద్దతు ఇస్తామని ఏకగ్రీవ తీర్మానం

మల్లాపూర్: సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నర ఏళ్లలో చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం కాంక్రీట్ ఓపాజో అపార్ట్‌మెంట్ వారు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. అపార్ట్‌మెంట్స్ వారు బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. భారీ మెజార్టీతో గెలిపిస్తామని వారు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్‌లో స్కైవాక్, శిల్పారామం, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, వైకుంఠధామాలతో పాటు అభివృద్ధి జరిగిందన్నారు. గ్రేటర్ బీఆర్‌ఎస్ నేత సాయిజెన్‌శేఖర్, రాగిడి లక్ష్మారెడ్డి, మేకల ముత్యంరెడ్డి, మల్లికార్జున్‌గౌడ్ పాల్గొన్నారు.

ముమ్మరంగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం...

ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా మల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సోమవారం ఓల్డ్ మల్లాపూర్‌లో మాజీ వార్డు కమిటీ సభ్యులు బూత్ ఇన్‌చార్జి పీఆర్ నాగరాజు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. తీగుల శ్రీనివాస్‌గౌడ్, రఘువరన్, శ్రీశైలం కురమ, ఎస్వీ శశి, రాజుయాదవ్, కిషోర్, మహేందర్‌గౌడ్, జంగయ్య, మెఘారాజ్ పాల్గొన్నారు.

అమలు కాని హామీలకు.. ఆగం కావొద్దు

కాప్రా: ఎన్నికలు వచ్చాయని ప్రతిపక్ష పార్టీలు అమలుకు సాధ్యంకాని అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఎల్‌ఆర్‌కు మహిళలు, స్థానికులు స్వాగతం పలికారు.

పల్లె ప్యారడైజ్ మద్దతు

ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్లె ప్యారడైజ్ కాలనీలో పాదయాత్ర నిర్వహించిన బండారి లక్ష్మారెడ్డికి కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. బీఎల్‌ఆర్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. బీఆర్‌ఎస్ నాయకులు కాసం మహిపాల్‌రెడ్డి, సాయిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మల్లారెడ్డి, అమరేందర్‌రెడ్డి, పల్లె ప్యారడైజ్ ప్రెసిడెంట్ దన్‌సాగర్‌రెడ్డి, బృందావన్ కాలనీ ప్రెసిడెంట్ సీతారాంరెడ్డి పాల్గొన్నారు.



హెచ్‌బీకాలనీలో బీఎల్‌ఆర్‌కు మద్దతు తెలుపుతున్న కమ్మ సంఘం ప్రతినిధులు



బీఎల్‌ఆర్‌కు మద్దతు తెలుపుతున్న పల్లెప్యారడైజ్ వాసులు



ఓల్డ్ మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

అవకాశమివ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..



అంజనా క్లాసిక్ వాసులతో మాట్లాడుతున్న మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి



చిలుకానగర్ డివిజన్‌లో కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్ డివిజన్ న్యూశాంతినగర్‌లో కాంగ్రెస్‌లో చేరుతున్న స్థానికులు

ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి

కుషాయిగూడ: ఎమ్మెల్యేగా అవకాశమివ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తానని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చర్లపల్లి డివిజన్‌లో చిన్న చర్లపల్లి, అంజనా క్లాసిక్, ఎంఎస్‌ఆర్ అపార్ట్‌మెంట్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన బీఆర్‌ఎస్ మరోసారి మోసపూరిత హామీలతో ప్రజల్లోకి వస్తోందన్నారు. బీఆర్‌ఎస్ మోసాలను ప్రజలు గమనించాలని కోరారు. ఎన్నికల్లో ఓటుతోనే గుణపాఠం చెప్పాలన్నారు. ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్‌కు ప్రజల్లో విశేష స్పందన లభిస్తోందన్నారు. బీఆర్‌ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకతే రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలో నిలబెడుతుందన్నారు. స్థానికులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించే బాధ్యత తనదంటూ ప్రచారం సాగిస్తున్నారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే ఉప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో గడ్డం యాదగిరి, అంజిరెడ్డి, సీతారాంరెడ్డి, గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం

ఉప్పల్: న్యూశాంతినగర్ ప్రాంతానికి చెందిన పలువురు బీజేపీకి చెందిన యువకులు ఉప్పల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చిలుకానగర్ డివిజన్ ప్రాంతానికి చెందిన బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

రామంతాపూర్: ఇందిరానగర్‌లో సోమవారం బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు చెందిన పలువురు యువకులు, మహిళలు ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం జరుగుతుందని ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిచిన తర్వాత అన్ని ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి వార్డు కార్యాలయంలో క్యాంపు కార్యాలయాలుగా మార్పు చేసి ప్రజాదర్బార్లు నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ నేతలు తవిడబోయిన గిరిబాబు, మహ్మద్ రఫీ, కె.ఉపేందర్‌రెడ్డి, సందీప్, తెలంగాణ ఉద్యమకారుడు సైదయ్య యాదవ్‌తో పాటు స్థానిక యువత, మహిళలు పాల్గొన్నారు.

ప్రజలు.. కాంగ్రెస్ రావాలంటున్నారు..

మల్లాపూర్: పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని, ప్రజలు కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ ప్రచారం చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయడంలో సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. దేశం, రాష్ట్రంలో కాంగ్రెస్ హయంలోనే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి పరమేశ్వర్‌రెడ్డితోనే సాధ్యం అన్నారు. ఆరు గ్యారంటీలతో మేలు జరుగుతుందని అన్నారు.

సెయింట్ థామస్ చర్చిలో ప్రార్థనలు

హబ్సిగూడ: ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించాలని హబ్సిగూడ కాంగ్రెస్ నాయకులు సెయింట్ థామస్ చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు.



చిన్న చర్లపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి



రామంతాపూర్ ఇందిరానగర్‌లో కాంగ్రెస్‌లో చేరుతున్న యువకులు



మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేత అనిల్‌కుమార్